క్లుప్తంగా

వాహనాల తనిఖీ

మల్హర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని కొయ్యూర్ నాగులమ్మ క్రాస్ వద్ద పోలీసులు గురువారం విస్తృత వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్సై కుమారస్వామి ఆధ్వర్యంలో మంథని–కాటారం వైపు వెళ్తున్న వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానితులను విచారించి వదిలేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నాయబ్ తహసీల్దార్‌గా శ్రీనివాస్



మల్హర్: మల్హర్ మండలం నూతన నాయబ్ తహసీల్దార్‌గా సుంకరి శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించాడు. మహాముత్తారంలో ఆర్ఐగా పని చేస్తున్న శ్రీనివాస్ డిప్యూటీ తహసీల్దార్‌గా పదోన్నతి పొందాడు. ఈమేరకు జిల్లా అధికారులు మల్హర్ మండలానికి డీటీగా బదిలీ చేశారు. గతంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేసిన నగునూరి శ్రీనివాస్ తహసీల్దార్‌గా పదోన్నతి పొంది మహాముత్తారంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్నాడు.

మండల ఉపాధ్యక్షుడిగా సంతోష్



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామానికి చెందిన కొండగొర్ల సంతోష్‌ను బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడిగా నియమిస్తు పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, జిల్లా జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు మండలంలోని పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. మహదేవపూర్, చంద్రుపల్లి సర్పంచ్‌లు శ్రీపతి బాపు, జాడి సురేందర్, నాయకులు మనోహర్, లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, అలీమ్‌ఖాన్ ఉన్నారు.

నియామకం


శ్రీధర్, అధ్యక్షుడు

టేకుమట్ల(రేగొండ): రేగొండ మండల ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల నూతన కమిటీని గురువారం రేగొండ మండలంలోని కోటంచ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సత్తనపెల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా తోడేటి అశోక్, ఉపాధ్యక్షులుగా కిన్నెర కుమార్, కొడారి దేవేందర్, కోశాధికారిగా పొనగంటి జానీ, ప్రచార కార్యదర్శిగా ఎరబాటి శివకృష్ణ, సహాయ కార్యదర్శిగా అమ్ముల పోశాలు, గౌరవ అధ్యక్షుడిగా నామాల రమేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు వెంకటనారాయణ, కుమార్‌యాదవ్, రాజేందర్, లక్ష్మీనారాయణ, బొద్దుల సంతోష్, బోయిని రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేతపై విచారణ

కాటారం: కాటారం మండలం ధన్వాడలో గురువారం బీఆర్ఎస్ నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి ఓ కార్యక్రమంలో ఆర్థిక సాయం అందజేతపై ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఎన్నికల కోడ్‌లో ఆర్థిక సాయం చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు అందడంతో ఆర్ఐ వెంకన్నతో ప్రాథమిక విచారణ చేపట్టినట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. ఎన్నికల నియమావళిపై ఫ్లైయింగ్‌స్క్వాడ్ బృందం విచారణ జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



మహాముత్తారం: మండల కేంద్రానికి చెందిన యూత్ సభ్యులు పంగ సురేష్, దేవేందర్, కొయ్యల మహేందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు మంథనిలో గురువారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ మండల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాదారపు స్వామి, ఎంపీటీసీ శ్రీపతి సురేష్, పెరటి సతీష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రంగయ్యపల్లిలో బతుకమ్మలతో విద్యార్థినులు



గొరికొత్తపల్లిలో..



రేగొండ మండలం రామన్నగూడెంతండాలో..



పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలు

టేకుమట్ల(రేగొండ): రేగొండ, గోరికొత్తపల్లి మండల కేంద్రాలతో పాటు, ఆయా మండలాల్లోని పాఠశాలల్లో బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, ఆటలు, పాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కామిడి సతీష్‌రెడ్డి, కుసుమ వెంకన్న, భాగ్యలక్ష్మీ, అనురాధ, సరిత, లలిత, సూదం సాంబమూర్తి, వణీంద్రమణి, బిక్షపతి, ఐత మహేందర్, తదితరులు పాల్గొన్నారు.


భాగిర్తిపేటలో బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు

కాటారం: మండల కేంద్రంలోని కేంబ్రిడ్జి పాఠశాలతో పాటు శ్రీహర్షిత డిగ్రీ కళాశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బతుకమ్మలు తయారు చేసి తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయలకు అద్దం పట్టేలా బతుకమ్మ ఆడారు. కేంబ్రిడ్జి పాఠశాల వేడుకల్లో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎస్సై అభినవ్ పాల్గొని వేడుకలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, పాఠశాల కరస్పాండెంట్ తాటి శ్రీనివాస్‌గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మచ్చ శ్రీనివాస్, డైరెక్టర్ లట్ట వెంకటేశ్, అధ్యాపకులు బొంతల సంతోష్, లక్ష్మణ్, లక్ష్మిరాజం తదితరులు పాల్గొన్నారు.


రేగొండలో..


కాటారం: కేంబ్రిడ్జిలో బతుకమ్మలతో చిన్నారులు

మల్హర్: మండలంలోని కొయ్యూరు దేవి విద్యోదయ విద్యానికేతన్, రుద్రారంలోని విజ్ఞాన జ్యోతి విద్యామందిర పాఠశాలల్లో ముందుస్తు బతుకమ్మ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. రంగు, రంగు పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి విద్యార్థినులు, ఉపాధ్యాయినులు అందరూ ఆటపాటలతో కలిసి ఆడారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్‌లు రాజు, రాజబాబు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ ఉత్సవాలు, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహస్వామి, సంపత్‌కుమార్, సదానందం, వీరయ్య, రవీందర్, ఉమారాణి, రాణి, శ్రీధర్‌స్వామి, మధుసూదన్, రాజయ్య, రవిప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.


కాటారం: శ్రీహర్షిత కళాశాలలో..


మొగుళ్లపల్లిలో..


మల్హర్: విద్యోదయ విద్యానికేతన్ పాఠశాలలో..

'ఆరు గ్యారంటీల'పై ప్రచారం


అవగాహన కల్పిస్తున్న నాయకులు


ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

మహాముత్తారం: మండలంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా తిరుగుతూ.. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ట్రస్టుచైర్మన్ శ్రీనుబాబు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ఎన్నికలో ప్రచారంలో భాగంగా గురువారం భూపాలపల్లి పట్టణంలోని 20 వార్డులో పట్టణ అధ్యక్షుడు దేవన్ అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చల్లూరి మధు, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర కొమురయ్య, 20వ వార్డు కమిటీ అధ్యక్షుడు నోముల నారాయణ, నాయకులు మంతెన సాంబయ్య, నగావత్ ప్రభాకర్, ప్రతాప్, కిష్టయ్య, పిక్కల సారయ్య, షేక్ ఇజాజ్, ఐలవేణి రమేష్, నగునూరి రజనీకాంత్ గౌడ్, మట్టెవాడ సురేష్, బాదావత్ దిలీప్, అఖిల్, బీర్ చంద్ పాల్గొన్నారు.

సీఆర్టీల నియామకాల్లో అవకతవకలు


మాట్లాడుతున్న నిరుద్యోగ జేఏసీ నాయకులు

కాటారం: ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్ట్ టీచర్ల నియామకాల్లో అవకతవకలు చోటు చేసుకున్నాయని నిరుద్యోగ జేఏసీ జిల్లా నాయకులు ఆరోపించారు. మండలకేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. డీడీ ముడుపులు తీసుకొని ఇష్టానుసారంగా నియామకాలు చేపట్టారని ఆరోపించారు. ఈ విషయమై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టాలని లేకుంటే ఈ నెల 26నుంచి పాఠశాలల ఎదుట ధర్నాలు చేపడుతామని హెచ్చరించారు. నిరుద్యోగ జేఏసీ నాయకులు తిరుపతి, అశోక్, కార్తిక్, లక్ష్మణ్, దూంసింగ్ పాల్గొన్నారు.

అర్హులకు 'డబుల్' ఇళ్లు కేటాయించాలి


వినతి పత్రాలతో మహిళలు

భూపాలపల్లి రూరల్: డబుల్ బెడ్‌రూం ఇళ్లు అధికార పార్టీ నాయకులు అవినీతి పాల్పడి వారి కార్యకర్తలకే కేటాయించారని వెంటనే విచారణ జరిపి అర్హులకు కేటాయించాలని కోరుతూ.. పట్టణ మహిళలు గురువారం జిల్లా లీగల్ సెల్ (ఉచిత న్యాయ సేవ సంస్థ) సెక్రటరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. తమకు సొంత ఇళ్లు భూములు జాగలులేవని, రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల నుంచి డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని, చెప్పితే దానిమీద ఆశతో బతుకుతున్నామన్నారు. డబుల్ బెడ్‌రూంలు నిజాయితీగా పంపిణీ చేస్తారనే ఆశతో ఉంటే ఈనెల 09న ఎలక్షన్ నోటిఫికేషన్ జారీ చేయడంతో పేదలకు ఎలాంటి సమాచారం లేకుండా అధికార పార్టీ ప్రజాప్రతినిధులు లంచాలు తీసుకొని అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. అధికారులు దరఖాస్తుదారుల ఇళ్లను మరోసారి సర్వే చేసి అర్హులకు కేటాయించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మాధవి కొప్పుల రాజమణి, కాల్వ భాగ్యలక్ష్మీ, సూరం శ్రీలత, తుమ్మేటి సుష్మితపాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

ఏటూరునాగారం: ఏటూరునాగారం నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ నల్లెట్ల సృజన్ కుమార్‌ను గురువారం వాడబలిజ సేవా సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గార ఆనంద్, నరసింగరావు, గంగరాజు లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

బెల్ట్‌షాపులను నియంత్రించాలి


మాట్లాడుతున్న శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్: గుడుంబాను అరికట్టాలని, బెల్టు షాపులను నియంత్రించాలని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం జిల్లాలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. గుడుంబా తయారీని ఆపడంలో భాగంగా తయారు కేంద్రాలపై దాడులు నిర్వహించాలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులను నిర్మూలించాలన్నారు. ఈ సమావేశంలో భూపాలపల్లి, కాటారం స్టేషన్లకు సంబంధించిన ఎక్సైజ్ అధికారులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రశాంతి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఏటూరునాగారం: పరిసరాల పరిశుభ్రతతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి సుచరిత అన్నారు. గురువారం మండల పరిధిలోని కొయగూడ ఎల్లాపూర్ పంచాయతీలోని లంబాడితండాలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గార రమాదేవి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, వైద్యాధికారి జయబాబు, వైద్య సిబ్బంది హేమలత తదితరులు ఉన్నారు.

వన్యప్రాణులను కాపాడుకోవాలి


విద్యార్థులతో అటవీ శాఖ అధికారులు

ఎస్ఎస్ తాడ్వాయి: వన్యప్రాణుల రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించి కాపాడుకోవాలని ఏటూరు నాగారం ఫారెస్ట్ డివిజన్ అధికారి అనుజ్ అగర్వాల్ అన్నారు. 69వ వన్య ప్రాణి సప్తాహ ముగింపు సందర్భంగా గురువారం తాడ్వాయి, పస్రా వైల్డ్ లైఫ్ రేంజ్ ఆధ్వర్యంలో విద్యార్థులను అడవులను సందర్శనలకు తీసుకెళ్లి, అటవీ, వన్యప్రాణుల రక్షణపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పస్రా రేంజ్ అధికారి శిరీష, తాడ్వాయి వైల్డ్ లైఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

బెల్ట్ షాపులపై దాడులు


గుడుంబా తలిస్తున్న నిందితుడితో పోలీసులు

టేకుమట్ల: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న కిరాణ షాపుపై గురువారం దాడి చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ద్వారకపేట గ్రామానికి చెందిన మొమినోద్దిన్ అనే వ్యక్తి అతడి కిరాణంలో అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తురనే సమాచారంతో దాడులు చేయగా రూ.2600 విలువ చేసే మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

గుడుంబా స్వాధీనం..

మండలంలోని ఆశిరెడ్డిపల్లిలో మైస రాంచందర్ అనే వ్యక్తి గుడుంబాను విక్రయిస్తుండగా, వెల్లంపల్లి గ్రామానికి చెందిన జాంటు సదయ్య అనే వ్యక్తి గుడుంబాను తరలిస్తుండగా చలివాగు శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. ఈమేరకు వారి ఇద్దరి నుంచి 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి


మాట్లాడుతున్న మేనేజర్ ఐలేష్

కాటారం: ప్రజలు ఆర్థిక అక్షరాస్యత పెంపొందించుకునే దిశగా ముందుకెళ్లాలని కాటారం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఐలేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బ్యాంక్ ఖాతా కలిగి ఉండి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. బ్యాంక్ ద్వారా అనేక రకాల రుణాలు, పీఎంజేజేబీవై, పీఎంఎస్బీవై, ఏపీవై లాంటి పథకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వడ్డీ రాయితీ కోసం పంట రుణాలను సకాలంలో రెన్యూవల్ చేయించుకోవాలని రైతులకు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఎస్‌హెచ్‌జీ రుణాలను తిరిగి చెల్లించి వడ్డీ రాయితీ పొందాలని పేర్కొన్నారు. మేనేజర్‌తో పాటు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సెలవుల్లో పూర్తి వేతనం ఇవ్వాలి


మాట్లాడుతున్న వెంకటప్రసాద్, సురేష్

మొగుళ్లపల్లి: గురుకుల సొసైటీలో పొరుగు సేవల కింద పనిచేస్తున్న ఉపాధ్యాయులు, లెక్చరర్స్, సిబ్బందికి దసరా సెలవుల్లో పూర్తి జీతం చెల్లించాలని జిల్లా గురుకుల అతిథి ఉపాధ్యాయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంఘాని వెంకటప్రసాద్, సముద్రాల సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దసరా సెలవులను వేతనంతో కూడిన సెలవులుగా గుర్తించాలని, అతిథి ఉపాధ్యాయులకు గంటల ప్రాతిపదికన కాకుండా పూర్తి కాల వేతనాన్ని ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్, దామోదర్, రాజేంద్రప్రసాద్, భానుతేజ, విజయ్, సురేందర్, రాజేందర్, శ్రీధర్, కుమారస్వామి, చెంచయ్య, సరిత, లావణ్య, ప్రతిభ, ప్రణీత, సారయ్య,సంజీవ్,విద్యాసాగర్, వీరన్న, ప్రకాష్, ప్రభాకర్, సంపత్, లక్ష్మణ్, శ్రీకాంత్, వెంకట్, దేవేందర్, మొగిలయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి


మాట్లాడుతున్న అధికారులు

టేకుమట్ల: ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ అనిత అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ.. అక్రమంగా నగదు, మద్యం రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి, కేసు నమోదు చేస్తారన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ ఎవరూ నగదును తీసుకువెళ్లరాదని, ఓటర్లను ప్రలోభపెట్టే చర్యలు చేపట్టినా, ఎన్నికల నియామవళిని పాటించని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. నిరంతరం గస్తీ నిర్వహిస్తూ మండలంలో ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని పోలీస్‌లకు సూచించారు. గ్రామాల్లో ఎక్కడా గుంపులు, గుంపులుగా జనం ఉండరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు భాస్కర్, ఎంపీఓ సురేష్, ఏఎస్సై ఇంతియాజుద్దిన్, ఆర్ఐ సంతోష్ ఉన్నారు.

విద్యతోపాటు క్రీడలు అవసరం


క్రీడలను ప్రారంభిస్తున్న దేశిరాం

కాటారం: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరం అని భూపాలపల్లి ఏటీడీఓ దేశిరాం అన్నారు. కాటారం మండలం మేడిపల్లి బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో జిల్లా డివిజనల్ స్థాయి క్రీడా పోటీలు గురువారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను ఏటీడీఓ దేశిరాం, ఎస్జీఎఫ్ క్రీడల జిల్లా సెక్రటరీ రమేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడంతో పాటు క్రీడా నైపుణ్యతను బయటకు తీయాలనే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజం అని విద్యార్థులు వాటిని పక్కన బెట్టి ప్రతిభను చాటాలని సూచించారు. అండర్–17 బాలుర విభాగంలో కబడ్డీ మాదారం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రథమ స్థానం, ఎస్టీబీఎచ్ మహదేవపూర్ ద్వితీయ స్థానం, అండర్ 14 కబడ్డీలో ఎస్టీబీఎచ్ మహాముత్తారం మొదటి, ఏఎచ్ఎస్ మాదారం ద్వితీయ స్థానం, బాలికలు అండర్ 17 కబడ్డీలో ఏఎచ్ఎస్ మేడిపల్లి ప్రథమ, ఏఎచ్ఎస్ కాళేశ్వరం ద్వితీయ స్థానం, అండర్–14 ఏఎచ్ఎస్ మేడిపల్లి ప్రథమ, ఏఎచ్ఎస్ కాళేశ్వరం ద్వితీయ స్థానంలో గెలుపొందారు. ఖోఖో బాలురు అండర్–17 విభాగంలో ఏఎచ్ఎస్ మాదారం మొదటి, ఎస్టీబీఎచ్ మహాముత్తారం ద్వితీయ, అండర్–14లో ఏఎచ్ఎస్ మాదారం ప్రథమ, ఎస్టీబీఎచ్ మహాముత్తారం ద్వితీయ, ఖోఖో బాలికలు అండర్–17 విభాగంలో ఏఎచ్ఎస్ మహదేవపూర్ ప్రథమ, ఏఎచ్ఎస్ మేడిపల్లి ద్వితీయ, అండర్–14లో ఏఎచ్ఎస్ మేడిపల్లి ప్రథమ, ఏఎచ్ఎస్ భూపాలపల్లి ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఓవర్ ఆల్ ఛాంపియన్ బాలికలు ఏఎచ్ఎస్ మేడిపల్లి, ఓవరాల్ ఛాంపియన్‌షిప్ బాలురు ఏఎచ్ఎస్ మాదారం గెలుపొందారు. విజేతలకు బహుమతులను అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్ రవిశంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరన్న, హెచ్ఎంలు దయాకర్‌రెడ్డి, శివరాజం, నాగేంద్ర, సునీత, శారదశివలక్ష్మి, పీడీలు వీరన్న, జితేందర్, రమేశ్, రవి, సుదర్శన్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.